



Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక






ఆదివారం 14- 12- 2025 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక :193 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## తెలుగు రాజకీయాల్లో విషాదం.. మాజీ ఎంపీ కుసుమ కృష్ణమూర్తి కన్నుమూత



## సీఎం చంద్రబాబుకు బిగ్ రిలీఫ్.. ఆ కేసు కొట్టివేసిన ఏసీబీ కోర్టు



## సీఎం రేవంత్‌రెడ్డి ఈవెంట్ మేనేజర్‌లా వ్యవహరిస్తున్నారు
### ఈటల రాజేందర్ విమర్శలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈవెంట్ మేనేజర్ లా వ్యవహరిస్తున్నారని, ప్రజా సమస్యలు పక్కన పెట్టి మెస్సితో ఫుట్ బాల్ ఆడుతున్నారని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. సింగరేణి కార్మికులకు ఇండ్లు బాగుచేయడానికి, సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ సింగరేణి డబ్బులు రూ.100 కోట్లు పెట్టి ఫుట్?బాల్ మ్యాచ్ ఆడుతున్నారని ధ్వజమెత్తారు. ఎంసిఆర్‌హెచ్‌ఆర్డి లో సీఎం ప్రాక్టీస్ చేయడానికి ఫుట్ బాల్ కోర్టు కోసం కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టారని ఆరోపించారు. అప్పు తెచ్చుకుంటే తప్ప జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని కమలాపూర్ మండల కేంద్రంలోని తన నివాసంలో ప్రెస్ మీట్ నిర్వహించిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అప్పు తెచ్చుకుంటే తప్ప జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు కానీ పేదల ఇళ్లను కూలుస్తున్న హైడ్రా పెద్దల కబ్జాను పట్టించుకోవడం లేదన్నారు.

కాంగ్రెస్ 50 శాతం సీట్లు కూడా గెలవలేదు: స్థానిక సంస్థల్లో పార్టీ గుర్తులు ఉండవని స్థానిక సంస్థల ఎన్నికలంటేనే అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయన్నారు. నిధులు వస్తాయని అభిప్రాయం ఉంటుంది. ప్రభుత్వం ఉన్నా కూడా కాంగ్రెస్ పార్టీ 50 శాతం సీట్లు కూడా గెలవలేదని గెలిచిన వారిని తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శిచారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పట్ల ఎంత విముఖత ఉందో దీనిని బట్టి అర్థం చేసుకోవాలన్నారు. ఏ ఊరికి వెళ్లిన భర్తకు పెన్షన్ ఉంటే ఆయన చనిపోతేనే భార్యకు వస్తుంది తప్ప భార్యకు వయసు మీద పడిన కూడా పెన్షన్ రావడం లేదన్నారు. భర్తలు చనిపోయిన వారికి కూడా పెన్షన్ రావడం లేదు. అప్లికేషన్ పెట్టుకున్న పెండింగ్‌లోనే ఉన్నాయి. గ్యాస్ సిలిండర్లకు ఇస్తామన్న సబ్సిడీ డబ్బులు కూడా జమ చేయడం లేదన్నారు.


2లో

## రహస్యంగా ప్రభుత్వ జీవోలు..
### అధికారులపై సీఎం రేవంత్ సీరియస్



గత ప్రభుత్వానికి భిన్నంగా పారదర్శకత పాలన అందిస్తామని కాంగ్రెస్ అధికారంలో వచ్చిన మొదట్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రతి జీవో (కాన్ఫిడెన్షియల్ మినహాయించి)ను ఆన్‌లైన్‌లో పెట్టాలని అధికారులను ఆదేశించారు. కానీ, ఈ ఆదేశాలను కొన్ని శాఖలే పాటిస్తున్నాయి. ప్రభుత్వ వెబ్‌సైట్ goir.telangana.gov.in లో ఆ జీవోలను అప్‌లోడ్ చేస్తున్నాయి. మరికొన్ని శాఖల అధికారులు కొన్ని జీవోలను మాత్రమే అప్‌లోడ్ చేసి.. మరికొన్నింటిని రహస్యంగా ఉంచుతున్నాయి. ఇంకొన్ని శాఖలైతే అసలు ఒక్క జీవోనూ అప్ లోడ్ చేయడం లేదు. 2023 డిసెంబరు 7 నుంచి ఇప్పటి వరకు మొత్తం 5,093 జీవోలు ఆన్‌లైన్‌లో కనిపిస్తుండగా.. అందులో సుమారు నాలుగోవంతు అనగా 1,121 జీవోలు కార్మికశాఖకు చెందినవే కావడం గమనార్హం

## పెళ్లయి ఐదు నెలలే.. నవవధువు ఆత్మహత్య



## గోదావరి పుష్కరాలు 2027 తేదీలు ఖరారు



గోదావరి పుష్కరాలు-2027 నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 26వ తేదీ నుంచి జూలై 7వ తేదీ వరకు గోదావరి పుష్కరాలను నిర్వహించనున్నట్లు అధికారికంగా ప్రకటించింది.. మొత్తం 12 రోజుల పాటు పుష్కరాలు జరగనున్నాయి.



# రాష్ట్రంలో రసవత్తరంగా స్థానిక పోరు
## తొలి విడత ఫలితాలతో ప్రధాన పార్టీలు అలర్ట్

- తొలి విడత ఫలితాలతో పార్టీల్లో అలర్ట్
- కాంగ్రెస్ దూకుడు.. బీఆర్ఎస్ ఆత్మపరిశీలన
- రెండో, మూడో దశపై హస్తం ఫోకస్
- గ్రామస్థాయిలో కేడర్ బలోపేతానికి ఆదేశాలు
- రెబల్ అభ్యర్థుల కట్టడిపై పార్టీ పెద్దల సూచనలు
- రచ్చ గెలిచి ఇంట ఓడిన ఎమ్మెల్యేలు
- స్థానిక రాజకీయాలే ఫలితాలకు అసలు కారణం

మిగతా 2 లో


రాష్ట్రంలో స్థానిక పోరు రసవత్తరంగా సాగుతుంది. తొలి విడత సర్పంచ్ ఎన్నికల ఫలితాలతో ప్రధాన పార్టీలు అలర్ట్ అయ్యాయి. అధికార కాంగ్రెస్‌కు సర్పంచ్ స్థానాలు అత్యధికంగానే వచ్చినప్పటికి బీఆర్ఎస్‌కు కూడా కొన్ని స్థానాలు రావడంపై టీపీసీసీ నేతలు రెండూ, మూడో దశ ఎన్నికలపై దృష్టిసారించారు. ఈ నేపథ్యంలోనే హస్తం పార్టీ ముఖ్య నేతలు ఈ నెల 14, 17 తేదీల్లో ఎన్నికలు జరిగే ప్రాంతాల్లోని నేతలతో మాట్లాడుతున్నారు. ఇంకా కొంచెం కష్టపడితే కాంగ్రెస్ ఎక్కువ సీట్లు వచ్చే అవకాశం ఉందని ఆయా ప్రాంతాల నేతలకు సూచిస్తున్నారు. రెండో విడత పోలింగ్‌కు మరొక రోజు మాత్రమే ఉన్నందున గెలుపుకోసం మరింత హార్డ్ వర్క్ చేయాలని చెబుతున్నారు. అధికార పార్టీకి సర్పంచ్ స్థానాలు ఎక్కువే వచ్చినప్పటికి, బీఆర్ఎస్‌కు ఊహించిన దాని కంటే తక్కువ సీట్లు రావడంతో ఆ పార్టీ నేతలు అలర్ట్ అయ్యారు.

## మంత్రాల నెపంతో వ్యక్తిని చంపి.. కాల్చి బూడిదచేశారు

## భార్యను చంపి తాను ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న భర్త



## సిగ్గు, లజ్జ వదిలేసి..' కవితపై రెచ్చిపోయిన మరో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ



## భారత్‌పై 50 శాతం సుంకాలన్ని రద్దు చేయాలి..
### డెమోక్రట్ల డిమాండ్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన భారీ టారిఫ్‌లకు వ్యతిరేకంగా యూఎస్ లో రాజకీయంగా పెద్ద దుమారం చెలరేగుతుంది. ఈ టారిఫ్‌లపై బహిరంగంగా విమర్శలు చేస్తూ డెమోక్రటిక్ ఎంపీలు ఆందోళనకు దిగారు. అమెరికా హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ సభ్యులు డెబోరా రాస్ (నార్త్ కరోలినా), మార్క్ వీజీ (టెక్సాస్) భారతీయ మూలాల ఎంపీ రాజా కృష్ణమూర్తి (ఇల్లినాయిస్) కలిసి ఓ ప్రతిపాదనను ప్రవేశ పెట్టారు. భారతీయ దిగుమతులపై 50 శాతం వరకు విధించిన టారిఫ్‌లను రద్దు చేయాలని ఈ ప్రతిపాదనలో వారు డిమాండ్ చేశారు.

అయితే, ఈ ముగ్గురు ఎంపీలు సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో.. ట్రంప్ విధించిన టారిఫ్‌లు చట్టవిరుద్ధమని, అమెరికా జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకమని, చివరికి దీని భారాన్ని మోయాల్సి వస్తున్నది సామాన్య అమెరికన్లేనని విమర్శించారు. యూఎస్ ప్రజల రోజువారీ అవసరాలపై అదనపు భారంగా మారాయని పేర్కొన్నారు. ట్రంప్ 2025 ఆగస్టు 1వ తేదీన భారత్‌పై 25 శాతం సుంకాలు విధించగా, ఆగస్టు 27న రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుందదన్న కారణంతో మరో 25 శాతం 'సెకండరీ టారిఫ్‌లు వేశారు.

## బీజేపీపై అసంతృప్తి వ్యక్తం చేసిన కెప్టెన్.. కాంగ్రెస్‌లో చేరే ప్రసక్తి లేదు



పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ నేత కెప్టెన్ అమరీందర్ సింగ్ తన సొంత పార్టీ పనితీరుపై బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేశారు. బీజేపీలో కీలక నిర్ణయాలన్నీ ఢిల్లీలోనే తీసుకుంటారని, తనలాంటి రాజకీయ అనుభవం ఉన్నవారి అభిప్రాయాలను కూడా అడగడం లేదన్నారు. అయితే, కాంగ్రెస్‌లోకి తిరిగి వెళ్లే ప్రశ్నే లేదని కూడా స్పష్టం చేశారు. కాంగ్రెస్‌లో ఉన్న సమయంలో తనను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించిన తీరు ఇప్పటికీ తనకు బాధను కలిగిస్తోందని పేర్కొన్నారు.

## ఇది విజన్ 2047 కాదు పాయిజన్ 2047: హరీశ్ రావు



మెస్సితో ఫుట్ బాల్ ఆడేందుకు కోట్లు ఖర్చు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాస్టల్ పిల్లలకు మాత్రం తిండి పెట్టడం లేదని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి పాలన యాడ్స్ లో తెలంగాణ రైసింగ్ హాస్పిటల్స్ లో విద్యార్థులు ఫాలింగ్ అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి విజన్ 2047 అని డబ్బా కొట్టుకుంటున్నాడు. ఇది విజన్ 2047 కాదు.. విద్యార్థుల పాలిట పాయిజన్ 2047 గా మారిందని దుయ్యబట్టారు. రాహుల్ గాంధీకి ఫుట్ బాల్ మ్యాచ్ మీద ఉన్న శ్రద్ధ చనిపోతున్న రైతులు, విద్యార్థుల మీద లేదన్నారు. బాగ్ లింగంపల్లి మైనార్టీ గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై కింగ్ కోఠి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను ఇవాళ హరీష్ రావు పరామర్శించారు. విద్యార్థులకు అందుతున్న వైద్యం గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన హరీష్ రావు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై, రాహుల్ గాంధీ పర్యటనపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

రాష్ట్రంలో ప్రతిరోజూ ఏదో ఒక గురుకుల పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కలుషిత ఆహారం తిని ఆసుపత్రి పాలవుతున్నారని మొన్న షామీర్‌పేట్‌లో బీసీ గురుకుల పాఠశాలలో అన్నంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు ఏకంగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లే పరిస్థితి వచ్చిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విద్యార్థులే ఫిర్యాదు చేశారని, మాదాపూర్ లోని చందు నాయక్ తండాలో మధ్యాహ్న భోజనం వికటించి 43 మంది పిల్లలు ఆసుపత్రిలో చేరారని విమర్శించారు.

# రహస్యంగా ప్రభుత్వ జీవోలు.. అధికారులపై సీఎం రేవంత్ సీరియస్

ఆ తరువాత 'లా డిపార్ట్ మెంట్' కు చెందిన 992 జీవోలు ఉండగా.. మున్సిపల్ శాఖకు చెందిన జీవోలు 887 ఉన్నాయి. హెూం, హౌసింగ్ శాఖల ఆఫీసర్లు ఒక్క జీవోను సైతం ఇప్పటి వరకు అప్ లోడ్ చేయకపోవడం గమనార్హం.

'రహస్యాలు' ఎందుకు?

ప్రతి జీవోను ఆన్‌లైన్‌లో పెట్టాలని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించినా.. కొన్ని శాఖలు ఎందుకు పాటించడం లేదనే చర్చ జరుగుతున్నది. ఆయా శాఖలు ఎలాంటి జీవోలు ఇవ్వలేదా? ఇచ్చినా పబ్లిక్ డోమైన్‌లో పెట్టలేదా? లేకపోతే జీవోలను రహస్యంగా ఉంచాలని ఏమైనా ఒత్తిళ్లు ఉన్నాయా? అనే డిస్కషన్ జరుగుతున్నది. కొందరు అధికారుల తీరు వల్లే జీవోలను ప్రజలకు అందుబాటులో ఉంచడం లేదనే విమర్శలు సైతం ఉన్నాయి. అలాంటి ఆఫీసర్లను హెచ్చరిస్తే తప్పా.. సర్కారులో పారదర్శకత ఉండదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఆర్టీఐ ద్వారా అప్లికేషన్లు పెట్టినా కొన్నిశాఖల అధికారులు జీవోలు ఇవ్వడం లేదనే విమర్శలు ఉన్నాయి.

హైకోర్టు తీర్పును పట్టించుకోని గత బీఆర్ఎస్ ప్రభుత్వం

పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో జారీ చేసిన జీవోలను చాలా శాఖలు ఆన్‌లైన్‌లో పెట్టేవి కావు. ఇందుకు నాటి ప్రభుత్వ పెద్దల ఒత్తిడే కారణమనే చర్చ జరిగింది. ఈ విషయం అప్పట్లో చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం ప్రతి విషయాన్నీ రహస్యంగా ఉంచుతున్నదని విపక్షాలు ఆందోళనలు చేశాయి. కొందరు హైకోర్టుకు వెళ్లగా.. జీవోలను ఆన్‌లైన్‌లో పెట్టాలని తీర్పు వచ్చింది. కానీ.. కొన్ని జీవోలను మాత్రమే అప్‌లోడ్ చేసి.. మిగతా వాటిని రహస్యంగానే ఉంచేవారు.

ఆర్ అండ్ బీలో మంత్రి ఆదేశాలతో..

జారీ చేసిన ప్రతి జీవోను ఆన్‌లైన్‌లో పెట్టాలని ఆర్అండ్‌బీ శాఖ అధికారులను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశించారు. దీంతో ఆ శాఖలో ఏ రోజు జారీ చేసిన జీవో అదే రోజు ఆన్‌లైన్‌లో కనిపిస్తుంటుంది. మంత్రుల క్వార్టర్స్ రిపేర్లు, ఆఫీసర్ల ప్రమోషన్లు, అధికారుల చాంబర్ల రిపేర్లు.. ఇలా ప్రతి జీవో వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. మిగతా మంత్రులు సైతం కోమటిరెడ్డి తరహాలో నిర్ణయం తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బీజేపీపై అసంతృప్తి వ్యక్తం చేసిన కెప్టెన్.. కాంగ్రెస్‌లో చేరే ప్రసక్తి లేదు

అయినప్పటికీ సోనియా గాంధీ వ్యక్తిగతంగా సహాయం కోరితే చేస్తానని, రాజకీయంగా మాత్రం కాదు అని కెప్టెన్ అమరీందర్ సింగ్ తెలిపారు.

ఇక, కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యంగా ఉండేదని, హైకమాండ్‌ను కలవడం సులభమని బీజేపీ నేత అమరీందర్ సింగ్ చెప్పారు. బీజేపీలో మాత్రం పైస్థాయి నేతలను కలవడం కష్టం.. నిర్ణయాలు క్షేత్రస్థాయి నేతలతో చర్చించకుండా తీసుకుంటారని విమర్శించారు. అలాగే, ప్రధాని నరేంద్ర మోడీపై ప్రశంసలు కురిపిస్తూ, ఆయనకు పంజాబ్‌పై ప్రత్యేక అభిమానం ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సిద్ధంగా ఉన్నారు.. పంజాబ్‌లో స్థిరత్వం రావాలంటే బీజేపీ– అకాలీదళ్ కూటమి తప్పనిసరిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. తన రాజకీయ అనుభవం ప్రకారం ఈ రెండు పార్టీలు మళ్లీ కలుస్తాయని అమరీందర్ సింగ్ చెప్పారు.


అయితే, నవజ్యోత్ సింగ్ సిద్ధూ రాజకీయాలు మానేసి క్రికెట్ కామెంట్రీపై దృష్టి పెట్టడం మంచిదని బీజేపీ నేత అమరీందర్ సింంగ్ ఎద్దేవా చేశారు. అలాగే, వచ్చే ఎన్నికలకు ముందే ఆమ్ ఆద్మీ పార్టీ పంజాబ్‌లో చీలిపోతుంది.. రెండు అంకెల సీట్లు కూడా దక్కవని అన్నారు. ఇక, పాకిస్థాన్ భారత్‌లో స్థిరత్వం కోరదు.. ఆధునిక యుద్ధాల్లో డ్రోన్ల పాత్ర కీలకం అన్నారు. మొత్తంగా పంజాబ్ భద్రత, అభివృద్ధి కోసం ప్రజలు బీజేపీని గురించి ఆలోచించాలని అమరీందర్ సింగ్ పిలుపునిచ్చారు.

## సీఎం చంద్రబాబుకు బిగ్ రిలీఫ్.. ఆ కేసు కొట్టివేసిన ఏసీబీ కోర్టు

విజయవాడలోని ఏసీబీ కోర్టు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు భారీ ఊరట కలిగించే తీర్పు వెలువరించింది. చంద్రబాబుపై నమోదైన ఏపీ ఫైబర్ నెట్ కేసును పూర్తిగా కొట్టివేస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. వైసీపీ ప్రభుత్వం హయాంలో, అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు నాయుడుతో పాటు పలువురు అధికారులపై రూ.300 కోట్లకు పైగా టెండర్లలో అక్రమాలు జరిగాయని ఆరోపణలతో సీఐడీ కేసు నమోదు చేసింది. ఫైబర్ నెట్ ప్రాజెక్టులో అవకతవకలు జరిగాయని అప్పట్లో పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ కేసు విచారణలో భాగంగా 99 మంది సాక్షులను విచారించిన సీఐడీ, వారి వాంగ్మూలాలతో కూడిన నివేదికను కోర్టుకు సమర్పించింది. అయితే, విచారణలో ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక నష్టం జరగలేదని స్పష్టమైంది. ఈ నేపథ్యంలో ఫైబర్ నెట్ సంస్థ అప్పటి ఎండీ మధుసూదన్ రెడ్డి కోర్టులో అఫిడవిట్ దాఖలు చేస్తూ, ప్రభుత్వానికి నష్టం లేదని, అందువల్ల కేసును ఉపసంహరించుకుంటున్నట్లు పేర్కొన్నారు. దీనిపై తాజా ఎండీ గీతాంజలి కూడా కేసు ఉపసంహరణకు అభ్యంతరం లేదని అఫిడవిట్ సమర్పించారు.

అయితే, ఫైబర్ నెట్ సంస్థ అప్పటి చైర్మన్ గౌతం రెడ్డి, కేసును క్లోజ్ చేయవద్దంటూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిని పరిశీలించిన ఏసీబీ కోర్టు, గౌతం రెడ్డి పిటిషన్‌ను తిరస్కరిస్తూ, కేసు కొనసాగించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ఈ అన్ని అంశాలను పరిగణలోకి తీసుకున్న ఏసీబీ కోర్టు న్యాయమూర్తి, ఫైబర్ నెట్ కేసును పూర్తిగా కొట్టివేస్తూ తుది ఉత్తర్వులు జారీ చేశారు. ఈ తీర్పుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి పెద్ద ఊరట లభించగా, రాజకీయంగా కూడా ఈ నిర్ణయం ప్రాధాన్యత సంతరించుకుంది.

## గోదావరి పుష్కరాలు-2027 తేదీలు ఖరారు



గోదావరి పుష్కరాలు-2027 నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 26వ తేదీ నుంచి జూలై 7వ తేదీ వరకు గోదావరి పుష్కరాలను నిర్వహించనున్నట్లు అధికారికంగా ప్రకటించింది.. మొత్తం 12 రోజుల పాటు పుష్కరాలు జరగనున్నాయి. పుష్కరాల తేదీల నిర్ణయంలో తిరుమల జ్యోతిష్య సిద్ధాంతి తంగిరాల వెంకట కృష్ణ పూర్ణ ప్రసాద్ ఇచ్చిన జ్యోతిష్య అభిప్రాయాన్ని ప్రామాణికంగా తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. పుష్కరాల నిర్వహణపై కమిషనర్ సమర్పించిన నివేదికకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీనిపై దేవదాయ శాఖ ఎక్స్‌ఆఫిషియో సెక్రటరీ డా. ఎం. హరి జవహర్లాల్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో తూర్పుగోదావరి జిల్లా సహా గోదావరి పరివాహక ప్రాంతాల్లో పుష్కరాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లపై త్వరలోనే కార్యాచరణ ప్రారంభం కానుంది.

మొత్తంగా 2027లో నిర్వహించనున్న గోదావరి నది పుష్కరాల తేదీలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ఖరారు చేసింది. 2027 జూన్ 26న ప్రారంభమయ్యే పుష్కరాలు 12 రోజుల పాటు కొనసాగి జూలై 7న ముగుస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు రెవెన్యూ (దేవాదాయ) శాఖ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆస్థాన సిద్ధాంతి తంగిరాల వెంకట కృష్ణ పూర్ణ ప్రసాద్ అందించిన పండితాభిప్రాయం ఆధారంగా ఈ తేదీలను నిర్ణయించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. టీటీడీ సిద్ధాంతి సూచనలను దేవాదాయ శాఖ కమిషనర్ ప్రభుత్వానికి నివేదించగా, వాటిని పరిశీలించిన ప్రభుత్వం తుది ఆమోదం తెలిపింది. గోదావరి పుష్కరాల తేదీల ఖరారుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లో ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పుష్కరాలకు ఇంకా సుమారు ఏడాదిన్నర సమయం ఉన్నప్పటికీ, ఏర్పాట్లను ముందుగానే ప్రారంభించేందుకు వీలుగా ప్రభుత్వం ముందస్తుగా తేదీలను ప్రకటించడం గమనార్హం. ఈ ప్రకటనతో పుష్కరాలకు సంబంధించిన మౌలిక సదుపాయాలు, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, వసతి తదితర అంశాలపై సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసుకునేందుకు అధికార యంత్రాంగానికి స్పష్టత లభించినట్లు అధికారులు భావిస్తున్నారు.

# భారత్‌పై 50 శాతం సుంకాలన్ని రద్దు చేయాలి.. డెమోక్రట్ల డిమాండ్

మొదటి పేజీ తరువాయి

దీంతో ఇప్పటికే ఉన్న రిసిప్రోకల్ పన్నులకు ఇది అదనంగా చేరి, అనేక భారతీయ ఉత్పత్తులపై దిగుమతి ఖర్చులు దాదాపు రెట్టింపు అయ్యాయి.

ఇక, భారత్ ఇంకా రష్యా చమురు కొనుగోలు చేస్తోంది.. దాని ద్వారా ఉక్రెయిన్ యుద్ధానికి మాస్కోకు నిధులు అందుతున్నాయని డొనాల్డ్ ట్రంప్ తన పన్ను విధానానికి మద్దత్తు కూడగట్టుకున్నాడు. ఈ నిర్ణయాలను అమలు చేయడానికి ఆయన ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనామిక్ పవర్స్ యాక్ట్ (ఐ ఈఈపిఏ)ను ఉపయోగించారు. అయితే, దీనిపై డెమోక్రటిక్ ఎంపీలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. డెబోరా రాస్ మాట్లాడుతూ.. నార్త్ కరోలినాలో భారత్ తో ఆర్థిక సంబంధాలు ఉన్నాయి.. అక్కడి కంపెనీలు ఇక్కడ బిలియన్ల డాలర్ల పెట్టుబడులు పెట్టి వేలాది మందికి ఉద్యోగాలు కల్పించాయని చెప్పారు. ఇలాంటి టారిఫ్‌లు ఆ బంధాలను తీవ్రంగా దెబ్బ తీస్తాయని హెచ్చరించారు. మార్క్ వీజీ మాట్లాడుతూ, ఈ అక్రమ టారిఫ్‌లు ఉత్తర టెక్సాస్‌లో సాధారణ ప్రజలపై ద్రవ్యోల్బణ భారాన్ని మోపుతున్నాయని ఆరోపించింది. భారత్ అమెరికాకు సాంస్కృతిక, ఆర్థిక, వ్యూహాత్మక భాగస్వామి అని గుర్తు చేశారు. రాజా కృష్ణమూర్తి మాట్లాడుతూ.. ఈ టారిఫ్‌లు సరఫరా గొలుసులను దెబ్బ తీస్తున్నాయి.. అమెరికన్ కార్మికులకు నష్టం కలిగిస్తున్నాయి, వినియోగదారుల జేబులపై భారం మోపుతున్నాయని విమర్శించారు. టారిఫ్‌లు ఎత్తివేస్తే భారత్– అమెరికా ఆర్థిక, భద్రతా సంబంధాలు మరింత బలపడతాయని అభిప్రాయపడ్డారు.

## మంత్రాల నెపంతో వ్యక్తిని చంపి.. కాల్చి బూడిదచేశారు

నిర్మల్ జిల్లా కడెం మండలంలో దారుణం చోటుచేసుకున్నది. మంత్రాల నెపంతో ఓ వ్యక్తిని దారుణ హత్యకు గురయ్యాడు. కడెం మండలం ఉడుంపూర్ పంచాయతీ పరిధిలోని గండి గోపాల్‌పూర్‌కు దేశినేని భీమయ్య (55) అనే వ్యక్తిని అదే గ్రామానికి చెందిన అన్నదమ్ములు మూతి మల్లేశ్ (23), నరేశ్ (21) కలిసి ఈ నెల 10న రాత్రి హత్య చేశారు. అనంతరం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో అతని మృతదేహాన్ని కాల్చివేశారు.

అయితే బూడిద, కొంత భాగం మిగిలిన ఎముకలను చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. దార్యాప్తులో భాగంగా భీమయ్య మంత్రాలు చేస్తున్నాడనే కారణంతో తామే హత్య చేసినట్లు నిందితులు ఒప్పుకున్నారు. దీంతో వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## సీఎం రేవంత్‌రెడ్డి ఈవెంట్ మేనేజర్‌లా వ్యవహరిస్తున్నారు-ఈటల రాజేందర్ విమర్శలు

మొదటి పేజీ తరువాయి

వారు ఇచ్చిన హామీలు.. రైతుబంధు, మహిళలకు 2500, యువతకు నాలుగు వేలు ఏ ఒక్కటి కూడా అమలు కావడం లేదని ఆరోపించారు. ఈ ప్రభుత్వం మాటల గారడితో మీడియాను మేనేజ్ చేసి ప్రజలను అదరగొట్టి ఈవెంట్ మేనేజ్మెంట్ లాగా నడిపిస్తుంది కానీ ప్రజా ప్రభుత్వం లాగా కొనసాగడం లేదన్నారు. సర్పంచ్?లకు వార్డు మెంబర్లకు కూడా విపరీతంగా డబ్బులు ఖర్చు పెట్టి వారి ఖాతాలో వేసుకోవడం కాదు ప్రజాభిప్రాయాన్ని గౌరవించాలన్నారు.

కవిత ఆరోపణలపై విచారణ చేపట్టాలి:

బీఆర్ఎస్ వేల కోట్ల కుంభకోణం చేసిందని కేసీఆర్ కూతురు కవిత పదేపదే మాట్లాడుతున్నారు. కవిత చేసిన ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కూడా ఇలానే అదరగొట్టి మీడియాను మేనేజ్ చేసి అహంకారంతో వ్యవహరిస్తే ఏం జరిగిందో చూశామని.. ప్రజలు సమయం సందర్భం వచ్చినప్పుడు విజ్ఞత ప్రదర్శిస్తారన్నారు. రెండవ మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో క్యారెక్టర్ కమిట్మెంట్ ఉన్న వారిని మీతో ఉండి పని చేసే వారిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నా సొంత ఊర్లో ఓడిపోయాననే వార్తా కోసం తాపత్రయపడ్డారు:

ఎవరెవరు కలిసి ఖర్చు పెట్టారు ఆ పైసలు ఎక్కడి నుంచి వచ్చాయని లోతులకు పోలేను కానీ.. కమలాపూర్?లో సతీష్ ను ఓడిస్తే.. ఈటల రాజేందర్ ని ఒడిగొట్టినట్టే.. సొంత ఊరులో ఓడిపోయాడు అనే వార్త రాయించవచ్చు అని తాపత్రయ పడ్డారు.. కానీ దానిని తొక్కిపడేసి కమలాపూర్ ప్రజలు ధర్మాన్ని న్యాయాన్ని గెలిపించి గరీబ్ బిడ్డను గెలిపించినందుకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు. గూడూరులో కూడా చాలా గొప్ప మెజారిటీతో గెలిపించారని చెప్పారు. కొంతమంది పిచ్చి కుక్కల్లా మాట్లాడుతూ ఉంటారు. కానీ కేసీఆర్ రాష్ట్రం అంతటా ముఖ్యమంత్రిగా ఉన్నారు. కానీ వేరే నియోజకవర్గంలో ఇలాంటి అభివృద్ధి ఎందుకు జరగలేదు. స్థానికంగా ఉన్న నాయకుడు పట్టి అభివృద్ధి ఉంటుందని తెలుసుకోవాలన్నారు. మావాళ్ళు గొప్పగా కొట్లాడారు.. నువ్వా నేనా అన్నట్లు పోటీ ఇచ్చారు.

వీణవంక హుజురాబాద్ జమ్మికుంట ఇల్లందకుంట నాలుగు మండలాలకు 17వ తేదీ ఎన్నికలు జరగబోతున్నాయి. కాబట్టి ఆచితూచి ఆలోచించి ఓటు వేయాలని కోరారు. వచ్చే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా ఇదేవిధంగా కష్టపడి పని చేసి గెలుచుకోవడానికి ప్రయత్నం చేస్తామన్నారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు తమ పార్టీ తరపునే గెలిచినట్లుగా చెబితే రూ. 5-10 లక్షలు ఇస్తామనే చిల్లర ప్రయత్నం కొనసాగుతోందని విమర్శించారు.

సోషల్ మీడియా పోస్టులపై స్పందన:

నేను భారతీయ జనతా పార్టీ ఎంపీగా కొంతమంది సోషల్ మీడియాలో పెట్టిన పోస్టుల గురించి స్పందించలేను కానీ అవగాహన లేని పిచ్చోళ్ళు పెట్టే పోస్టులు అవి అన్నారు. రాజేందర్ ఏ పార్టీలో ఉన్నారో వారే చెప్పాలి.ప్రజలన్నీ గమనిస్తున్నారు. ఆ పోస్టుల గురించి సమయం వచ్చినప్పుడు పార్టీనే తెలుస్తుందన్నారు.

## పెళ్లయి ఐదు నెలలే.. నవవధువు ఆత్మహత్య

కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆంజనేయనగర్ లో ఓ నవవధువు ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పొద్దుటూరుకు చెందిన చందన జ్యోతి (25) కొత్తగూడెంకు చెందిన యశ్వంత్ తో గత ఐదు నెలల క్రితం వివాహం జరిగింది. ఇద్దరు కలిసి మూసాపేట్ ఆంజనేయ నగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. ఇదిలా ఉండగా భార్య భర్తల మధ్య గత కొన్ని రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో చందన జ్యోతి రాత్రి తన గదిలో ఫ్యాన్ హుక్కుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.

అది గమనించిన భర్త యశ్వంత్ 108 కు సమాచారం అందించాడు. ఆసుపత్రిలో వైద్యులు పరీక్షించి అప్పటికే మ ృతి చెందినట్టు ధ ృవీకరించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మ ృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీకి తరలించారు. ఇదిలా ఉండగా తమ కూతురు ఆత్మహత్యకు భర్త యశ్వంత్ కారణం అని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఇది విజన్ 2047 కాదు పాయిజన్ 2047: హరీశ్ రావు

మొదటి పేజీ తరువాయి

ఇప్పుడు ముషీరాబాద్ నియోజకవర్గంలో బాగ్ లింగంపల్లి మైనార్టీ గురుకులంలో కలుషిత ఆహారం తిని 90 మంది ఆసుపత్రి పాలయ్యారని ఇంత మంది విద్యార్థులు ఆసుపత్రి పాలైనా ఇప్పటి వరకు ఒక్క మంత్రి కూడా వీరిని పరామర్శించలేదని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి పిల్లల పాలిట పాయిజన్ గా మారారంటూ విమర్శించారు. రేవంత్ రెడ్డికి నిజాయితీ ఉంటే గురుకులాల్లోని పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టాలన్నారు. ఆసుపత్రిలో చేరిన విద్యార్థులు తిరిగి మళ్లీ హాస్టల్ కి వెళ్ళము అని భయపడి చెబుతున్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. కేసీఆర్ హయాంలో సన్నబియ్యంతో మంచి నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందేది. ఇప్పుడు దొడ్డు బియ్యం పెడుతున్నారు, అన్నం ఉడకడం లేదు, సరైన భోజనం పెట్టట్లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు తెలంగాణ రైజింగ్ అంటున్నారు. దేంట్లో రైసింగ్? అవినీతిలో రైసింగ్. అరాచకంలో రైసింగ్. అహంకారంలో లేక కబ్జాలో రైసింగ్ అని విమర్శలు గుప్పించారు. 20 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పెడుతున్నా అంటున్నావు. అప్పటివరకు పిల్లలు బతికుండేది ఎట్లా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి కనీసం చీమ కుట్టినట్టైనా లేదు. ఏనాడు కూడా ఆసుపత్రి పాలైన విద్యార్థులను పరామర్శించలేదుని ఫుట్బాల్ ఆడడంలో ముఖ్యమంత్రి బిజీగా ఉంటాడు. మెస్సితో ఫుట్బాల్ ఆడటానికి కోట్లు ఖర్చు చేస్తున్నాడని, రూ.5 కోట్లతో స్టేడియం కట్టించుకున్నాడని విమర్శించారు.

# తెలుగు రాజకీయాల్లో విషాదం..

### మాజీ ఎంపీ కుసుమ కృష్ణమూర్తి కన్నుమూత

తెలుగు రాజకీయాల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మాజీ ఎంపీ కుసుమ కృష్ణమూర్తి కన్నుమూశారు. శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో ఢిల్లీలోని ఓ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మరణవార్త తెలిసిన రాజకీయ, సినీ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు. 1940 సెప్టెంబర్ 11న ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని అయినవిల్లి మండలం విలస గ్రామంలో కుసుమ కృష్ణమూర్తి జన్మించారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయ అరంగేట్రం చేశారు. కాంగ్రెస్‌లో వివిధ పదవుల్లో పనిచేశారు. ఆ తర్వాత అమలాపురం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీగా పోటీచేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి మూడుసార్లు విజయం సాధించారు.. ఉత్తమ ఎంపీగా పేరు కూడా తెచ్చుకున్నారు. 1990లో పెట్రోలియం అండ్ కెమికల్స్ మంత్రిత్వ శాఖలో పనిచేశారు. 1980-82 నుండి షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమంపై సంయుక్త సెలెక్ట్ కమిటీ కన్వీనర్‌గా పనిచేశారు. కుసుమ కృష్ణమూర్తి 'దళిత వేదం' పేరుతో బుక్ కూడా రాశారు. ఆయనకు కాంగ్రెస్ పార్టీతో ఎంతో అనుబంధం ఉంది.. అయితే కుసుమ కృష్ణమూర్తి చాలా ఏళ్లుగా రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు.

## సర్పంచ్ అభ్యర్థిపై దాడి.. కళ్లలో కారం కొట్టి..

కరీంనగర్ జిల్లాలో సర్పంచ్ అభ్యర్థి దండు కొమురయ్య పై శుక్రవారం రాత్రి కొందరు గుర్తు తెలియని దుండగులు దాడి చేశారు. శంకరపట్నం మండలం మొలంగూర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. దాడి చేయడానికి వచ్చిన వారిని గుర్తుపట్టకుండా ముందుగా కొమురయ్య కళ్లలో కారం పొడి చల్లి దాడికి తెగబడ్డారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పరామర్శించి వస్తుండగా.. అటాక్ చేశారు. కొమురయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. దాడికి పాల్పడిన వారు ఎవరు? ఎందుకు దాడి చేశారు? అనే నేపథ్యంలో ఆరా తీస్తున్నారు.

మరోవైపు.. గ్రామ పంచాయతీ ఎన్నికలు ఫేజ్-2 సమయంలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కోసం సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ ఉందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ శనివారం తెలిపారు. జిల్లాలో ఎక్కడా 5 మంది.. అంతకంటే ఎక్కువ మంది ప్రజలు గుమిగూడకూడదని, సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే చట్టబద్ధమైన సమావేశాన్ని నిర్వహించాలన్నారు. నిబంధనలు ఎవరు అతిక్రమించినా కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

## సిగ్గు, లజ్జ వదిలేసి..' కవితపై రెచ్చిపోయిన మరో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ

మొదటి పేజీ తరువాయి

కవిత సిగ్గు, లజ్జ వదిలేసి బరితెగించి ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, పార్టీ మీద మాట్లాడుతున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇలాగే పిచ్చికూతలు కూస్తే ఎక్కడో ఒక చోట మహిళలే కవితను కొడతారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఓ టీవీ డిబెట్?లో మాట్లాడినతక్కెళ్లపల్లి రవీందర్ రావు.. తాను మాత్రమే మాట్లాడాలని కవిత భావిస్తున్నారని ఒక వేళ తనకు కౌంటర్ ఇస్తే మీ బట్టలు ఊడతీస్తా అనే ధోరణిలో వ్యవహరిస్తున్నారని ఇక కవిత విషయంలో సంయమనం పాటించే అవసరం లేదన్నారు. కచ్చితంగా కవితకు నడి బజార్లో జవాబు చెబుతారంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

కవిత తన స్థాయి మరిచి దిగజారి మాట్లాడుతున్నారని ఆమె వ్యాఖ్యలు మహిళా జాతికే అవమానకరంగా ఉన్నాయన్నారు. అలాంటి మహిళా పట్ల ఇంకెంతసేపు సంయమనం పాటిస్తామని ప్రశ్నించారు. తాను ఇంకా టాస్ మాత్రమే వేశానని టెస్ట్ మ్యాచ్ ముందుంది అన్న కవిత వ్యాఖ్యలపై స్పందిస్తూ టెస్ట్ మ్యాచ్ లేదు చెత్తా లేదన్నారు. కవితకు ప్రాధాన్యత ఇస్తే మన పరువు పోతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, ప్రజల సమస్యలపై మాట్లాడకుండా బీఆర్ఎస్?పై ప్రశ్నించడం ఏమిటని నిలదీశారు. కవిత కేసీఆర్ కడుపున చెడపుట్టిందని ఫైర్ అయ్యారు.. కేసీఆర్ కుటుంబంపై ఇంతలా మాట్లాడుతున్నారంటు తోటి ప్యానలిస్టులు అనగా హే.. కేసీఆర్ లేదు ఏమి లేదు.. కవిత చిల్లర మాటలు మాట్లాడుతుంటే, పార్టీని ఆగం చేస్తుంటే ఎంతబాధ అవుతోందని వ్యాఖ్యానించారు. కవిత ప్రజాప్రతినిధుల వ్యక్తిగత ప్రతిష్టను దిగజార్చేలా మాట్లాడటం సరికాదన్నారు.

## రాష్ట్రంలో రసవత్తరంగా స్థానిక పోరు.. తొలి విడత ఫలితాలతో ప్రధాన పార్టీలు అలర్ట్

మొదటి పేజీ తరువాయి

తాము మరింత ప్రోత్సహించి ఉండి ఉంటే కొంచెం బెటర్ రిజల్ట్స్ వచ్చేవని గులాబీ నేతలు అంతర్గతంగా చర్చించుకున్నట్లు సమాచారం. రెండు, మూడు దశల ఎన్నికల్లోని ఆయా ప్రాంత నేతలను ప్రోత్సహించే విధంగా వారు కసరత్తు చేస్తున్నట్లుగా తెలిసింది. అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ రెండు పార్టీల నేతలూ మరింత ఎక్కువ సీట్లు సాధించాలని లక్ష్యంతో ఉన్నారు.

రెండేళ్ల ప్రజా పాలనలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందున రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్ స్థానాలు మరిన్ని కైవసం చేసుకోవాలని అధికార కాంగ్రెస్‌కు చెందిన ఎమ్మెల్యేలు, ఇంచార్జీలను పార్టీ కీలక నేతలు హెచ్చరించినట్లుగా సమాచారం. గులాబీ పార్టీకి చెందిన అభ్యర్థులు గెలువకుండా.. కాంగ్రెస్ బలపరిచిన క్యాండిడేట్స్ అత్యధిక స్థానాల్లో గెలవాల్సిందేనని స్పష్టం చేసినట్లుగా తెలిసింది. తాము ఊహించిన దానికన్నా ఫలితాల్లో తేడా వస్తే ఉంటే బాగుండదని మరికొందరికి కొంత ఘాటుగానే క్లాస్ ఇచ్చినట్టు సమాచారం. అధికార పార్టీకి కింది స్థాయిలోనే కేడర్?బలంగా ఉంటే రాబోయే రోజుల్లో వచ్చే అన్ని ఎన్నికల్లో సులువుగా గెలుపొందే ఆస్కారం ఉంటుందని సూచించినట్లు తెలిసింది. ప్రభుత్వం ద్వారా జరిగే పనులు కాంగ్రెస్?ద్వారా అవుతున్నాయనే విషయాన్ని గ్రామస్థాయిల్లోకి తీసుకెళ్లేది సర్పంచ్?లేనని గుర్తించాలని వారికి చెప్పినట్లు సమాచారం. ఎక్కడైనా రెబల్ అభ్యర్థులు ఉన్నా, టికెట్ల కేటాయింపుల్లో అసంతృప్తిగా ఉన్న వారిని బుజ్జగించాలని, అదే సమయంలో పార్టీ నుంచి వేరే పార్టీలోకి జంప్ కాకుండా, అవసరమైతే హస్తం గూటికే చేర్చుకునేలా ప్లాన్ చేసుకోవాలని పార్టీ పెద్దలు స్థానిక నేతలకు చెప్పినట్లుగా తెలిసింది.

రచ్చ గెలిచి ఇంట ఓడిపోయిన ఎమ్మెల్యేలు..

రెండు లక్షలకు పైగా ఓట్లు ఉన్న నియోజకవర్గంలో గెలుపొందిన ఎమ్మెల్యేలు. వెయ్యి, రెండు వేల ఓట్లు ఉన్న సొంత గ్రామంలో మాత్రం గెలువలేక చతికిలపడ్డారు. తమ సొంతూర్లు గెలవలేకపోయారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నియోజకవర్గాలకు మకుటంలేని మహారాజులు వెలుగోతుందున్న శాసనసభ్యులు తమ సొంత గ్రామాల్లో ఓడిపోవడంపై ప్రజలు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. సొంత ఊర్లో గెలవలేని వారు ఇక నియోజకవర్గంలో ఎలా పట్టుసాధిస్తారని ప్రశ్నిస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో మంత్రులుగా ఒక వెలుగు వెలగిన నేతలు సైతం తమ సొంత గ్రామంలో సర్పంచ్‌ని గెలిపించుకోలేకపోయారు. సంవత్సరాలుగా రాష్ట్ర నేతలుగా గుర్తింపు పొంది నేతలు సైతం సొంత గ్రామంలో బొక్కబోర్లా పడ్డారు. స్థానికంగా ఉండే రాజకీయాలు వేరు.. రాష్ట్ర స్థాయిలో ఉండే రాజకీయాలు వేరని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. సొంత గ్రామంలో ఎమ్మెల్యే చెప్పినా వినని పరిస్థితులు ఉంటాయని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే నేతలను కాకుండా తమ కుటుంబ సభ్యులను, కొత్త నేతలను తీసుకొచ్చి పోటీకి పెట్టే సరికి అప్పటి వరకు పనిచేసిన వారు తీవ్ర నిరాశ చెంది స్వతంత్రంగా బరిలో దిగుతున్నారు.

## భార్యను చంపి తానూ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న భర్త

భార్యను చంపి తాను ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో చోటు చేసుకుంది. గణపురం మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన బాలాజీ రామాచారి(50) తన భార్య సంధ్య(42)ను తాడుతో ఉరిబెట్టి చంపేశాడు. అనంతరం తానూ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్య, కూతురు వేధింపులు తాళలేక ధర్మపత్నిని చంపిన అనంతరం వీడియో తీసి స్టేటస్ పెట్టుకున్నాడు బాలరాజు రామాచారి.. అయితే.. రామాచారికి ఇంతకు ముందు ఓ వివాహం జరిగిందని గ్రామస్థులు చెబుతున్నారు. మొదటి భార్య చనిపోవడంతో సంధ్యను రెండో వివాహం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనతో గ్రామస్థులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. స్థానికుల సమాచారంతో పోలీసులు ఈ సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
www.edikadanijam.com

# బహదూర్‌పురా ఎన్‌ఎం గూడలో

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పర్యటన



బహదూర్‌పుర నియోజకవర్గంలోని ఎన్‌ఎం గూడ ప్రాంత ప్రజలతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆమె దృష్టికి తీసుకొచ్చారు. ఎన్‌ఎం గూడలో అనేకమంది పేదలకు ఇప్పటికీ సొంత ఇళ్లు లేవని, భర్తను కోల్పోయిన మహిళలకు పదేళ్లుగా పెన్షన్లు అందడం లేదని కవిత పేర్కొన్నారు. అలాగే, ఈ ప్రాంతంలో లోన్లు కూడా మంజూరు కావడం లేదని ప్రజలు వాపోతున్నారని తెలిపారు.

ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్ చేపట్టి పెన్షన్లు, లోన్లు అందేలా చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. హైదరాబాద్ నగరంలో ఎక్కడ చూసినా రోడ్లు, మురుగు నీళ్లు, డ్రైనేజీ సమస్యలు ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయని, వీటిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.

అదేవిధంగా కిషన్ బాగ్ ప్రాంతంలో పేదల ఇళ్లను కూల్చేందుకు హైడ్రా ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం అందిందని కవిత తెలిపారు. అక్కడ నాలుగు ఇళ్లకు ఇప్పటికే మార్కులు కూడా వేశారని చెప్పారు. చెరువులను కాపాడాలనే ఉద్దేశం ఉంటే పేదలకు ప్రత్యామ్నాయంగా ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు.

పేదలపై హైడ్రా ద్వారా అన్యాయం చేయడాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని కవిత స్పష్టం చేశారు.

# సర్వేల విషయంలో సచివాలయ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం

ఇది కద నిజం, విజయవాడ: ఏపీ ప్రభుత్వం సమయానుసారంగా అవసరమైనప్పుడు చేపిస్తున్న పలు సర్వేల విషయంలో సచివాలయ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. ఎందుకంటే ఆ సర్వేలు ఎల్లప్పుడూ కొందరి ఉద్యోగులపైన మాత్రమే పడుతున్నాయి. అందరూ వాటిని చేయరు, ముఖ్యంగా పంచాయితీ కార్యదర్శి గ్రేడ్ 1 నుంచి గ్రేడ్ 4 వరకు ఉన్నవారు, వీఆర్వోలు వాటిని అస్సలు పట్టించుకోరు, పైగా కొందరు కార్యదర్శులైతే త్వరగా చేయండి లేదంటే శాలరీ పెట్టను అని సచివాలయ ఉద్యోగులపైన జులుం ప్రదర్శిస్తుంటారు.





దీని కారణంగా ఉద్యోగులు ఒత్తిడికి లోనవుతూ ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఏ విధంగానైతే అటెండెన్స్ విషయంలో యాక్షన్ తీసుకుని అందరూ టైంకి వేయాల్సిందే అని రూల్ పెట్టిందే సర్వేల విషయంలో ఆ విధంగా ఎందుకు చేయలేకపోతున్నారు?

సర్వేలు త్వరగా అవ్వాలి అంటే ఎలా అవుతాయి? చేసిది కొందరే అయినప్పుడు సమయానికి ఏ విధంగా పూర్తి చేయగలుగుతారు? సచివాలయాలతో సంబంధం ఉన్న ప్రతి ఉద్యోగికి లాగిన్స్‌ను రాష్ట్ర స్థాయిలోనే ఆటోమేటిక్‌గా క్రియేట్ చేసి సదరు సచివాలయ పరిధిలో ఉన్న క్లస్టర్స్ అన్నింటినీ సమానంగా పంచి ఎవరి లాగిన్‌లో ఉన్న సర్వే లేదా పనిని వారే పూర్తి చేయాలి అనే సిస్టమ్ పెడితే ఇలాంటి ఇబ్బందులు తలెత్తవు. సర్వే చేసే యాప్‌లలో సర్వే పని అందరికీ విభజించబడి కనిపించాలి. అలా కాకుండా క్లస్టర్లను మీరే పంచుకుని మీరే పని పూర్తి చేయండి అని సచివాలయాలకే వదిలేస్తే ఖచ్చితంగా శ్రమదోపిడీ జరుగుతుంది. ఇలా కాకుండా రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ సచివాలయ స్థాయి వరకూ అందరు అధికారులూ ఒకటే జపం చేస్తున్నారు త్వరగా పూర్తి చెయ్యాలి, త్వరగా పూర్తి చెయ్యాలి అని, కానీ ఇలా అస్తవ్యస్తంగా విధానం ఉంటే పనులు అవ్వవు అనే విషయం రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు గుర్తించి మర్పులు చేయాల్సిన అవసరం కనపడుతుంది.

# ఆర్డర్లు, సర్క్యులర్లు ఇవ్వడం వరకే వాటి అమలు కల మాత్రమే

**- ఆర్డర్లు ఎంత ముఖ్యమో వాటి అమలు అంతకంటే ఎక్కువ ముఖ్యం**

**- కలక్టర్లు పట్టించుకోరా?**



GOVERNMENT OF ANDHRA PRADESH
O/o DIRECTOR, GSWS DEPARTMENT
JAWAHAR AUTO NAGAR, VIJAYAWADA – 520007

| From | To |
|---|---|
| The Director<br>GSWS Department,<br>Autonagar, Vijayawada | All the District Collectors in the state. |

LR.No:3060004/F(HR)/GSWS/2025, Dated: 03-12-2025

Sir/Madam,

| | |
|---|---|
| Sub: | GSWS – Department – Establishment - Village/Ward Secretariat functionaries - Preparation – publishing - calling for objections - final publication – of seniority lists – by District HoDs – adhere to the timelines without delay –issued Instructions -Regarding. |
| Ref: | 1. Instructions in the review meeting held on 20/11/2025 by Secretary to Government GSWS.<br>2. RC No: 2651136/F/ GSWS/ 2024 Dated: 12/12/2024. |

GOVERNMENT OF ANDHRA PRADESH
O/o DIRECTOR, GSWS DEPARTMENT
JAWAHAR AUTO NAGAR, VIJAYAWADA – 520007

CIRCULAR MEMO No.3061846/F(HR)/GSWS/2025, Dated: 05-12-2025

| | |
|---|---|
| Sub: | GSWS Department –Establishment - Village/Ward Secretariat Functionaries – a few of Panchayat Secretary Gr-I to IV and VROs are not participating – in pension distribution - and other welfare activities – General job chart - NO functionary of Village/Ward secretariat is exempted - instructions reiterated – Reg. |
| Ref: | 1. G.O.MS.No.11 GSWS Department Dated: 17-10-2025. |


ఇది కద నిజం విజయవాడ : ఉద్యోగులకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో నుంచి ఆర్డర్లు, సర్క్యులర్లు వస్తాయే కానీ వాటి అమలు మాత్రం అసాధ్యం. పేరుకు మాత్రమే అవన్నీ వస్తాయి మన పరిస్థితి యదా మామూలే అనుకుంటూ కొందరు ఉద్యోగులు అసహనం వ్యక్తం చేస్తూ వారి ఉద్యోగ జీవితాన్ని ఈడ్చుకొస్తున్నారు. ప్రభుత్వం అనుకుంటున్న పనులు సరైన టైంకి ఎందుకు అవ్వడం లేదనే విషయంలో క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలు, ఇబ్బందులు తెలుకుని రాష్ట్ర స్థాయిలో ఉన్నతాధికారులు ఇచ్చే ఆర్డర్లు వాటి అమలు తీరును ఏమాత్రం పట్టించుకోవడం లేదు. అదేమిటని కొందరు క్షేత్ర స్థాయి ఉద్యోగులు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అడిగే ప్రయత్నం చేస్తే ఉపయోగం ఉండదు. పైగా క్షేత్ర స్థాయిలో అయితే మీరు పని చేస్తున్నది మా కిందే, మీకు జీతం పెడుతున్నది మేమే కాబట్టి మేము చెప్పినట్టే జరగాలి అన్న విధంగా ప్రవర్తిస్తున్నారు. మాకు అధికారికంగా సమాచారం రాలేదంటూ కొందరు, మరికొందరేమో పేరుకు ఒకసారి చెప్పేసి వదిలేయడం వల్ల సదరు అంశం చెత్తబుట్టలోకి వెళ్లిపోతుంది. ఇక ఆ విషయం మరుగున పడిపోతుంది, ఎవరూ పట్టించుకోరు, ఇది క్షేత్ర స్థాయి ఉద్యోగులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ఆర్డర్లు ఎంత ముఖ్యమో వాటి అమలు అంతకంటే ఎక్కువ ముఖ్యం, కానీ రాష్ట్ర స్థాయిలో ఆర్డర్లు రెడీ చేస్తున్న అధికారులకు ఈ విషయం పట్టడం లేదు. రెండు ఉదాహరణలు తీసుకుందాం, ఒకటి తాజాగా ఈ నెలలోనే 5వ తేదీన పంచాయితీ కార్యదర్శులు, వీఆర్వోలు, మిగతా అందరు ఫంక్షనరీలు వారి వారి డిపార్ట్‌మెంట్ పనులతో పాటు పెన్షన్లు, ఇతర వెలోఫేర్ పనులు చేయాల్సిందే అని ఆర్డర్ వస్తే అది ఫీల్డ్ లెవల్లో అమలు కావడం లేదు. రెండు ఈ నెలలోనే 3వ తేదీన సచివాలయ ఉద్యోగుల సీనియారిటీ లిస్టులు సిద్ధం చెయ్యాలని ఆర్డర్ ఇస్తే టైమ్ లైన్ ప్రకారం లాస్ట్ డేట్ అయిపోయినప్పటికీ అసలు పనే మొదలు పెట్టలేదు. ఈ పరిస్థితికి కారణం ఎవరు? వ్యవస్థలో లోపం ఎక్కడ ఉంది? ప్రభుత్వం గుర్తించి సరిచేయాల్సిన అవసరం కనబడుతుంది.

# అధికారికి విలేఖరికి ఉన్న అవినాభావ సంబంధం

**- విలేఖరి ఉన్నంతవరకు నాకు ఎదురు లేదు**

**- అధికారి కోసం ఏమైనా చేస్తా**

ఇది కద నిజం పెదపారుపూడి : కృష్ణా? జిల్లా పెదపారుపూడి మండలంలో ఒక అధికారికి ఒక విలేఖరికి ఉన్న అవినాభావ సంబంధం వల్ల ఇబ్బందికర పరిస్థితులు నెలకొంటున్నాయి. వారు ఒకరికొకరు సపోర్ట్ చేసుకుంటూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఆ అధికారిని ఎవరూ ఏమీ అనకూడదు, కొంచెం కూడా ఇబ్బంది పెట్టకూడదు అలా చేస్తే వెంటనే ఆ విలేఖరి రంగంలోకి దిగుతారు, ఆపై రెచ్చుతారు. ఆ అధికారి ఇచ్చే ఇనార్మేషన్‌తో మరియు లాలూచి కుదుర్చుకున్న ఇతర అధికారుల నుంచి కొంత సమాచారాన్ని తీసుకుని అసత్యాలను హైలెట్ చేస్తూ వార్తలు ప్రచారం చేస్తారు. తద్వారా చూశారా నా వెనక ఎవరున్నారో, నన్ను ఇబ్బంది పెడితే ఏమౌతుందో అన్నట్టు సదరు అధికారి వారు ఇతర ఉద్యోగులు, ఉన్నతాధికారుల దగ్గర జులుం ప్రదర్శిస్తారు. ఆ విలేఖరేమో చాలా ఇంకా డోస్ పెంచాలా అన్నట్టు అధికారి దగ్గర ఫోజులిస్తారు. రాజకీయ నాయకుల దగ్గర కూడా ఇదే తంత్రాన్ని వారు ప్రదర్శిస్తుంటారు. ఈ విధంగా ఒక్కచోట మాత్రమే కాదు ఎక్కడకెళ్లినా, ఎక్కడ ఉన్నా ఇదే ఫార్ములాను వారు అనుసరిస్తూ మాకు ఎదురేలేదు అన్నట్టు జబ్బలు చరుచుకుంటూ ఉంటారు. దీంతో మనకెందుకులే ఈ తలనొప్పి అని అందరూ సైలెంట్ అయిపోయి సైడ్ అవుతారు, రాయబేరానికి వచ్చేసినట్టు గమ్మునుంటారు. ఇతరత్రా అమ్యామ్యాల విషయంలో కూడా వీరు కలిసి దోపిడీ చేసేందుకు ప్లాన్ చేస్తుంటారు. ఒక విలేఖరికి ప్రభుత్వ కార్యాలయంలో ఏం పని అని చెవులు కొరుక్కుని చెప్పుకునేంతలా ఆ విలేఖరి గారు



అస్తమానం సదరు అధికారి గారి కార్యాలయంలోనే గడుపుతుంటారు. భోజనాలు అక్కడే, కబుర్లు అక్కడే, కాలక్షేపం అక్కడే.. వీరి ఆగడాలను అరికట్టబడే రోజు రాకపోతుందా అని అటు తోటి అధికారులు ఇటు నాయకులు ప్రజలు సైతం ఎదురుచూస్తున్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా


## కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గంగమణి



ఇది కద నిజం: కామారెడ్డి జిల్లా, బిచ్కుంద మండలం, పెద్ద ధడ్గి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి. గంగమణి (W/o జుకంటి సాయిలు) గురువారం గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం ఒక్క అవకాశం ఇస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. గ్రామానికి చెందిన బిడ్డగా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవ చేయడమే తన ధ్యేయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ఉంగరం గుర్తుతో ప్రజల ముందుకు వస్తున్నారని, తనను ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి గ్రామ బాధ్యతలను తనకు అప్పగించాలని కోరారు. పరదర్శకతతో పాలన సాగిస్తూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని ఆమె ప్రమాణం చేశారు. గ్రామ ప్రజల అభివృద్ధి కోసం జీవితాంతం సేవ చేస్తానని ఈ సందర్భంగా మీ. గంగమణి (W జుకంటి సాయిలు) తెలిపారు.

# విలీన మండలాలకు కూటమి ప్రభుత్వం తీపికబురు

- గోదావరిపై కొత్తగా విద్యుత్ లైన్
- కొత్త మార్గం కోసం రూ. 9 కోట్లు
- ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ఎంపీ పుట్టా మహేశ్ చొరవ




కుక్కునూరు: పోలవరం ప్రాజెక్టు కారణంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన విషయం తెలిసిందే. అందులో కుక్కునూరు, వేలేరుపాడు మండలాలను పశ్చిమ గోదావరి జిల్లాలో విలీనం చేశారు. అప్పటి నుంచి ఈ రెండు మండలాలకు తెలంగాణ నుంచి వచ్చే విద్యుత్ సరఫరాను నిలిపివేసి, జంగారెడ్డిగూడెంలోని 132 కేవీ సబ్‌స్టేషన్ నుంచి అందిస్తున్నారు. ఈ లైన్ మైసన్నగూడెం, ములగలంపల్లి, పీ నారాయణపురం, రాచన్నగూడెం ద్వారా వేలేరుపాడు, కుక్కునూరు మండలాలకు విద్యుత్ సరఫరాను అందిస్తోంది.

జంగారెడ్డిగూడెం నుంచి విలీన మండలాలకు వచ్చే విద్యుత్ లైన్ అటవీ ప్రాంతంలో ఉండడంతో తరచూ సరఫరాకు ఆటంకం ఎదరవుతూనే ఉంటోంది. ముఖ్యంగా వర్షాకాలంలో విలీన మండలాల ప్రజలు కరెంటు కష్టాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాదాపు 100 కి.మీ ఉన్న ఈ లైన్‌లో ఎక్కడ సమస్య వచ్చినా కుక్కునూరు, వేలేరుపాడు మండలాల ప్రజలు చీకట్లోనే మగ్గాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీనిపై గత ప్రభుత్వం అంతగా శ్రద్ధ చూపించలేదు. దీంతో ఇప్పుడు వచ్చిన కూటమి ప్రభుత్వంపైనే ప్రజలు ఆశలు పెట్టుకున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడిన కొత్తలోనే విలీన మండలాల విద్యుత్ కష్టాలను కూటమి నాయకులు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ దృష్టికి తీసుకు వెళ్లారు. దీంతో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని నెల్లిపాక నుంచి గోదావరి మీదుగా కుక్కునూరు మండలానికి కొత్త విద్యుత్ లైన్‌ను తీసుకు వచ్చే ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా ఈ కొత్త విద్యుత్ లైన్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పచ్చజెండా ఊపినట్లు వార్తలు వస్తున్నాయి. అంతేకాదు, రూ. 9 కోట్లు కూడా మంజూరు చేసినట్లు తెలిసింది. దీంతో విలీన మండలాల ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు. అదే సమయంలో కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నారు.

### ఎంపీ పుట్టా మహేశ్ మాట ఇచ్చారు



విలీన మండలాల ప్రజలు పడుతున్న కరెంట్ కష్టాల గురించి పలుమార్లు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ దృష్టికి తీసుకు వెళ్లాము. ఆయన ఈ కొత్త లైన్ ఏర్పాటు చేస్తామని గతంలోనే హామీ ఇచ్చారు. అందుకు అనుగుణంగానే ఇప్పుడు నిధులు మంజూరు అయ్యాయి. దీనికి మండల ప్రజల తరపున ఎంపీ గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాం.

– కుక్కునూరు మండల టీడీపీ అధ్యక్షుడు ముళిశెట్టి నాగు

### ఎమ్మెల్యే చొరవ చూపించారు



కుక్కునూరు, వేలేరుపాడు మండలాల ప్రజలు పడుతున్న విద్యుత్ కష్టాల గురించి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గారికి వివరించాము. ఆయన పలుమార్లు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లారు. ఎంపీ పుట్టా మహేశ్ గారు కూడా చొరవ తీసుకోవడంతో కొత్త కరెంట్ లైన్‌కు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. – కుక్కునూరు మండల జనసేన అధ్యక్షుడు యుగంధర్

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
ఆదివారం 14-12-2025

# పెద్దాపూర్ నూతన సర్పంచ్‌కు యువత ఘన సన్మానం

ఇది కదా నిజం, పెద్దాపూర్: పెద్దాపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో ఘన విజయం సాధించిన నూతన సర్పంచ్ రంగాని మనిషా బాల్ రాజ్ గౌడ్‌ను గ్రామ యువత ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం గ్రామంలో పండుగ వాతావరణంలో నిర్వహించబడగా, పెద్ద సంఖ్యలో యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా సర్పంచ్ మనిషా బాల్ రాజ్ గౌడ్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, అంతర్గత రహదారుల విస్తరణ, వీధి దీపాల ఏర్పాటు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి, పాఠశాలలు అంగన్వాడీల అభివృద్ధి, పేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు.

గ్రామాన్ని స్వచ్ఛమైన, సురక్షితమైన, అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు అందరి సహకారం అవసరమని ఆయన కోరారు. సన్మాన కార్యక్రమంలో గణేష్ గౌడ్, నాగరాజు గౌడ్ పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, గ్రామాభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

# చాంద్రాయణగుట్ట బీసీ బాలుర హాస్టల్‌లో దయనీయ పరిస్థితులు: కవిత గారి ఆవేదన

ఇది కదా నిజం, చాంద్రాయణగుట్ట: చాంద్రాయణగుట్టలోని బీసీ వెల్ఫేర్ బాలుర హాస్టల్‌లో విద్యార్థులు అత్యంత దయనీయ పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తం 147 మంది విద్యార్థులకు కేవలం 11 గదులు మాత్రమే ఉండటంతో



ఒక్కో గదిలో సుమారు 25 మంది వరకు ఉండాల్సి వస్తోందన్నారు. 2018లో విద్యార్థులు ధర్నా చేసిన అనంతరం మాత్రమే భవనాన్ని అద్దెకు తీసుకున్నారని, గత మూడేళ్లుగా ఆ అద్దె కూడా చెల్లించకపోవడంతో భవన మరమ్మతులు జరగడం లేదని తెలిపారు. అయినప్పటికీ భవన యజమాని మంచితనంతో హాస్టల్ కొనసాగేందుకు సహకరిస్తున్నారని పేర్కొన్నారు.

హాస్టల్‌లో వంట సిబ్బంది మాత్రం అంకితభావంతో పని చేస్తూ పిల్లలకు మంచి భోజనం అందిస్తున్నారని ప్రశంసించారు. అయితే చదువుకునే వాతావరణం పూర్తిగా లోపించిందని, లైబ్రరీలో ఒక్క ర్యాక్ మాత్రమే ఉండి, గ్రూప్స్‌కు సంబంధించిన ఒక్క పుస్తకం కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బెడ్లు, దుప్పట్లు వంటి కనీస సదుపాయాలు కూడా లేకుండా పేద కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తమ సంస్థ తరఫున సాధ్యమైనంత సాయం చేస్తామని, అయితే ప్రభుత్వం ముందుకు వచ్చి అద్దె చెల్లించి, బెడ్లు, దుప్పట్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తే ఎంతోమందికి ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. బీసీ వెల్ఫేర్ మంత్రి, ముఖ్యమంత్రి ఈ అంశంపై తక్షణమే స్పందించాలని కోరారు.

అదేవిధంగా ఓల్డ్ సిటీ పరిసరాల్లోని సమస్యలపై కూడా కవిత గారు దృష్టి సారించారు. దేవాలయాలు, మసీదుల సమీపంలో మద్యం దుకాణాలు, ఓపెన్ బార్‌లకు అనుమతులు ఇవ్వడంపై ప్రశ్నించారు. మూసీకి సంబంధించిన పెద్ద నాలాల కారణంగా గతేడాది వరదల్లో వాహనాలు కొట్టుకుపోయాయని, వరదల భయంతో ప్రజలు ఇళ్ల గడపలను ఎత్తుగా నిర్మించుకోవాల్సి వస్తోందన్నారు. గత, ప్రస్తుత ప్రభుత్వాలు ఓల్డ్ సిటీ అభివృద్ధిపై హామీలు ఇచ్చినా నిధులు కేటాయించలేదని విమర్శించారు. ఈ పరిస్థితులు మారేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని కవిత గారు స్పష్టం చేశారు.

# ఉదయం విజ్ఞప్తి, సాయంత్రం మంజూరు..
## అంధుల క్రికెట్ మహిళా కెప్టెన్ కోరికను
## నెరవేర్చిన పవన్‌కల్యాణ్

అంధ మహిళా క్రికెట్ కెప్టెన్ దీపిక విజ్ఞప్తికి ఏపీ అధికారులు యుద్ధప్రాతిపదికన స్పందించారు. అంధ మహిళా క్రికెట్ ప్రపంచ కప్‌ను సాధించి వచ్చిన జట్టు శుక్రవారం ఉదయం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ఒక్కో క్రీడాకారిణికి రూ.5 లక్షల చొప్పున సొంత డబ్బును అందజేసి సన్మానించారు.




క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలానికి చెందిన దీపిక తన గ్రామ రోడ్ల పరిస్థితిని డిప్యూటీ సీఎంకు విన్నవించింది. దీంతో వెంటనే స్పందించిన పవన్ కళ్యాణ్ సంబంధిత జిల్లా అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

దీంతో స్పందించిన అధికారులు గ్రామానికి వెళ్లి రోడ్ల పరిస్థితిని పరిశీలించి నివేదికను డిప్యూటీ సీఎంకు వివరించారు. హేమావతి పంచాయతీ పరిధిలోని తంబలహెట్టి వరకు రూ. 3.2 కోట్ల రోడ్డు, గున్నేహళ్లి నుంచి తంబలహెట్టీ వరకు రూ. 3 కోట్లతో 5 కి.మీ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపగా సాయంత్రం పవన్ కళ్యాణ్ అప్పటికప్పుడు అనుమతులు మంజూరు చేశారు.

# ఇందిరాపార్కు వద్ద మాజీ మంత్రి టి.ఎన్. సదాలక్ష్మి విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి

## - రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్



ఇది కద నిజం: మొట్టమొదటి ప్రముఖ తెలంగాణ ఉద్యమకారిణి, మాజీ మంత్రి టి.ఎన్. సదాలక్ష్మి విగ్రహాన్ని ఇందిరాపార్కు వద్ద వెంటనే ఏర్పాటు చేసి, సదాలక్ష్మి జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో పెట్టాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్, బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో శనివారం దళిత కార్మిక, కర్షక, సాహితీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్ చేసారు. ఈ సమావేశానికి టి.ఎన్. సదాలక్ష్మి తనయుడు టి.ఎన్. వంశ తిలక్ అధ్యక్షత వహించగా దళిత ఉద్యమ నేత జెబి. రాజు, బిఎస్పి మాజీ అధ్యక్షులు నల్ల సూర్య ప్రకాష్, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, సీనియర్ కాంగ్రెస్ నేత గొల్లపల్లి దయానంద్, సీనియర్ బీజేపీ నేత చింత సాంబమూర్తి, వాగ్గేయకారుడు మాస్టర్ జి, సాహితీవేత్త రోహిదాస్ వాగుమూరి, బిఆర్ఎస్ నేత విజయ్ ఆర్య, తెలంగాణ ఉద్యమ నేత పరిగి రామన్న, కాంగ్రెస్ సీనియర్ లీడర్ ఇటుక గోపి మాదిగ, మాదిగ అభివృద్ధి సేవా సమితి నేత జంగ్లీ నాగరాజ్, ఏం.ఆర్.పి.ఎస్ నేతలు సునీల్, రవి చంద్ర, బీసీ ఉద్యమ నేత ఎన్. సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెబి. రాజు మాట్లాడుతూ తెలంగాణ తొలి దళిత మహిళ శాసన సభ్యురాలు ,తొలితరం తెలంగాణ ఉద్యమకారిణి టి.ఎన్. సదాలక్ష్మి మనం ఇచ్చే గుర్తింపు ఆమెకు ఘన నివాళి అని, ఆమె విగ్రహాన్ని ఇందిరా పార్క్ వద్ద ఏర్పాటు చేస్తామని గత ప్రభుత్వాలు ప్రకటించి జాప్యం చేయడం బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేసారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి హైదరాబాద్, ఇందిరా పార్క్ వద్ద టి.ఎన్. సదాలక్ష్మి విగ్రహాన్ని ఏర్పాటుకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. టి.ఎన్. వంశ తిలక్ మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేడ్కర్ ప్రసంగం సదాలక్ష్మి జీవితాన్ని విపరీతంగా ప్రభావితం చేసిందని, స్వయం కృషితో కాంగ్రెస్ పార్టీలో ప్రముఖ నాయకురాలుగా ఎదిగి రెండు దఫాలు ఎమ్మెల్యేగా గెలుపొందారని, 1960 లో అసెంబ్లీ డిప్యూటి స్పీకర్‌గా, 'తెలంగాణ ప్రజా సమితి' చైర్మన్ గా, 1963 లో మంత్రిగా బడుగు బలహీన వర్గాల వికాసానికి కృషి చేశారని, అలాగే తెలంగాణ తొలిదశ ఉద్యమకారిణిగా పేరొంది, సామాజిక పోరాటాలకు, ప్రజా ఉద్యమాలకు చిహ్నంగా నిలిచిన తన తల్లి టి.ఎన్. సదాలక్ష్మి చరిత్ర, గుర్తిపుపై ప్రభుత్వాలు ఉదాసీనత ప్రదర్శించడం బాధాకరం అన్నారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి హైదరాబాద్, ఇందిరా పార్క్ వద్ద ఆమె విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనీ కోరారు. పాశం యాదగిరి మాట్లాడుతూ 1969 ఉద్యమంలో ముఖ్య భూమికను పోషిస్తూ తెలంగాణ అంతటా పర్యటిస్తూ సామాన్య కార్యకర్తల నుంచి ప్రజాప్రతినిధుల వరకు ప్రతి ఒక్కరినీ ఉద్యమంలో భాగస్వాములను చేస్తూ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లిన టి.ఎన్. సదాలక్ష్మి ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వెంటనే హైదరాబాద్ లో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనీ విజ్ఞప్తి చేసారు. చింత సాంబమూర్తి మాట్లాడుతూ టి.ఎన్. సదాలక్ష్మి చరిత్రను పాఠశాల పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని డిమాండ్ చేసారు. గొల్లపల్లి దయానంద్ మాట్లాడుతూ చారిత్రక ప్రాధాన్యతను కల్పించిన తొలిదశ తెలంగాణ ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన టి.ఎన్. సదాలక్ష్మి విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలనీ కోరారు.

# ఎలాంటి ఒత్తిడులకు, ప్రలోభాలకు లోనవకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి:

## బంట్వారం ఎస్ఐ విమల

బంట్వారం మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు బంట్వారం ఎస్ఐ విమల విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఎలాంటి ఒత్తిడులకు లోనుకాకుండా, భయభ్రాంతులకు గురికాకుండా, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా రాజ్యాంగబద్ధంగా కల్పించిన తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఎన్నికల సమయంలో లా అండ్ ఆర్డర్ పరిరక్షణకు పోలీస్ శాఖ పూర్తిగా సహకరిస్తుందని, ప్రజలు నిర్భయంగా తమ ఓటును వినియోగించుకోవాలని ఆమె తెలిపారు.




# గాయపడిన కార్యకర్తను పరామర్శించిన ఏ.ఐ.సీ.సీ సభ్యుడు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి.

ఎల్లప్ప కుంట తండాలో, ఘర్షణలో గాయపడి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను పరామర్శించిన ఏ.ఐ.సీ.సీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి. వారి వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజద్ అలి, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ కరుణాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు అనంతుల యాదగిరి, కొండపల్లి దిలీప్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# బాలోత్సవ్ లో గెలుపొందిన త్రివేణి విద్యార్థులు.




బోడే పూడి విజ్ఞాన కేంద్రం తో 10, 11 తారీఖులలో ఖమ్మం బాలోత్సవ్ వారు నిర్వహించిన వివిధ పోటీలలో త్రివేణి విద్యార్థులు పాల్గొని, బహుమతులు సాధించారని, త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ డా.వీరేంద్ర చౌదరి తెలిపారు. ఉపన్యాసం. సీనియర్స్ విభాగంలో బి.హరిచందన రెండవ స్థానం, శాస్త్రీయ నృత్యం – సీనియర్స్ విభాగం లో పి.సాయిగీతిక, రెండవ స్థానం, చిత్రలేఖనం – సీనియర్స్ విభాగం లో టి.లోకేష్ సాయి ప్రత్యేక బహుమతిని, గ్రూప్ సాంగ్ సీనియర్స్ విభాగంలో నిత్య హాసిని, జెస్సీ, యం.నిహారిక, యన్ సీహెచ్.తేజస్విని లు పాల్గొని గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులను త్రివేణి, కృష్ణవేణి విద్యాసంస్థల అధిపతి వై.వేంకటేశ్వరరావు, సి.ఆర్.ఓ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్ పి.రాజేంద్ర ప్రసాద్, కిడ్స్ ఇంచార్జి స్వప్న, అకడమిక్ ఇంచార్జి యం.డి. ముస్తఫా, ఐ.ఐ.టి ఇంచార్జి నయీమ్, క్యాంపస్ ఇంచార్జి చార్లెస్, ట్రాన్స్ పోర్ట్ ఇంచార్జి సందీప్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# ఒకే జట్టుగా పని చేయండి., ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి

## సిబ్బందికి సూచనలు చేసిన ఎ.స్పి నరసింహ ఐ.పి.ఎస్.



పెనపహడ్,మండలంలో గ్రామపంచాయితీ, ఎన్నికల సిబ్బందితో ఎ.స్పి నరసింహ సమావేశం.రెండవ విడత గ్రామపంచాయితీ ఎన్నికల విధులకు సంభందించి, పెనపహడ్ మండలలో, విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందితో మండల కేంద్రంలోని, రైతు వేదికలో ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా ఎ.స్పి నరసింహ హాజరై సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. సిబ్బంది అంత ఒకే జట్టుగా పని చేయాలి ఇతర శాఖలతో, ఎన్నికల నిర్వహణ అధికారులతో, సమన్వయంతో ఉండాలి అని సిబ్బందికి సూచించారు. స్ట్రైకింగ్ ఫోర్స్, రూట్ మొబైల్స్ సిబ్బంది, అప్రమత్తంగా ఉండి పోలింగ్ కేంద్రాల, సిబ్బందికి సహాయ సహకారాలు అందించాలని అని కోరారు, సంఘటనలపై వేగంగా స్పందించాలని సూచించారు. పారదర్శకంగా ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి అని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరగడం అత్యంత ముఖ్యమని, అందుకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలి అని కోరారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, సమగ్ర సమన్వయం అవసరమని ఆయన పేర్కొన్నారు. విధులు పూర్తయ్యే వరకు కేటాయించిన విధులు, ప్రాంతాలు వదలవద్దు అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను క్రమపద్దతిలో ఉంచాలి, అనుమతిలేని వ్యక్తులను ఓటరు కానీ వారిని పరిసరాల్లోకి రానివ్వోద్దు, 100 మీటర్ల పరిధిలో ఆంక్షలు పటిష్టంగా అమలు చేయాలి అన్నారు. ఓటర్లు సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తులు ఏమనా వెంట తెస్తున్నారా అనేదానిపై నిఘా ఉంచాలి అన్నారు. లెక్కింపు ప్రక్రియ సమయంలో అప్రమత్తంగా ఉండి, వార్డు ల వారీగా అభ్యర్థులను లెక్కింపు కేంద్రం నుండి కొద్ది దూరం కుర్చోబెట్టాలి, లెక్కింపు జరిగే వార్డుల అభ్యర్థులను సర్పంచ్ అభ్యర్థులను, అనుమతి కలిగిన ఏజెంట్లను మాత్రమే అనుమతించాలి, ఎన్నికల అధికారి సూచనలు పాటించాలి.ఎ.స్పి వెంట అదనపు ఎ.స్పి జనార్ధన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ లు రాజశేఖర్, రామారావు, స్థానిక ఎస్ఐ, విధులు నిర్వహణకు వచ్చిన సిబ్బంది ఉన్నారు

